# బోగస్ కాంగ్రెస్ పార్టీ ని బొంద పెట్టాలి

## - బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలి. - మాజి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు





**రాయపర్తి/డిసెంబర్ 4(జర్నలిస్ట్ వార్త):** అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన బోగస్ కాంగ్రెస్ పార్టీని గద్దె దించాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.మండలంలోని బందనపల్లి, ఏకే తండా, కొండాపురం , గట్టికల్, సన్నూరు, వెంకటేశ్వర పల్లి, జయరామ్ తండా(ఎస్)దుబ్బ తండ, పన్యానాయక్ తండ,జయరాం తండా కే ఎర్రకుంట తండా, జింకు రామ్ తండా, తిట్టే కుంట తండా,తురం తండా

గ్రామాలలో ఆయన బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఇంటింటి ప్రచారంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ మీ గ్రామాలలో సర్పంచి వార్డు సభ్యులను గెలిపిస్తే దయాకర్ రావు



గెలిచినట్లేనని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజలను మోసం చేసే పార్టీ అని అన్నారు.ఆరు గారెంటిలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేదని అన్నారు.24 గంటల కరెంటు,కళ్యాణ లక్ష్మీ,రైతు బంధు,రైతు బీమా వంటి పథకాలు అందించిన ఘనత బి ఆర్ ఎస్ అధినేత కేసీఆర్ కే దక్కుతుందని అన్నారు.ప్రజలు బిఆర్ఎస్ పార్టీ నీ కోరుకుంటుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు కరెంట్ కష్టాలు తప్పడం లేదని అన్నారు.ప్రజలు రాబోయే స్థానిక ఎన్నికలలో ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పాలనను అండగట్టి బిఆర్ఎస్ అభ్యర్థులను అధిక సంఖ్యలో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి, గుడిపూడి గోపాలరావు,మునావత్ నర్సింహా నాయక్, జినుగు అనిమిరెడ్డి, రంగు కుమార్ గౌడ్, లేతకుల రంగారెడ్డి, గుగులోత్ ఆక్రీ, వసుంధర్, చిన్నాల వనజ, గుగులోతు రమేష్, చిర్ర శ్రీదేవి, శ్రీదేవి, గద్దల రామచంద్రు, చిన్నపాక రజిత, ఆయాగ్రామాల కార్యకర్తలు ప్రజలు ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

# భారీ జన సందోహం నడుమ దీవెల వెంకటేశ్వరావు నామినేషన్ దాఖలు

## హాజరైన తల్లాడ మండల కాంగ్రెస్ నేతలు.. - వివిధ పార్టీల నాయకులు సంపూర్ణ మద్దతు.





**తల్లాడ/డిసెంబర్ 4( జర్నలిస్ట్ వార్త):**
తల్లాడ మండలంలోని కొత్త వెంకటగిరి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి దీవెల వెంకటేశ్వరావు గురువారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారులకు అందించారు. గ్రామస్తులతో కూడిన ప్రజలు భారీగా హాజరు కావడంతోపాటు వివిధ పార్టీల నాయకులు సంపూర్ణ మద్దతు ప్రకటించడంతో ఆయన నామినేషన్ వేశారు. సీనియర్ కాంగ్రెస్ నాయకుడిగా, గ్రామాన్ని అభివృద్ధి చేసిన నేతగా ఆయనకు మంచి పేరుంది. ఆయన భారీ ర్యాలీ నిర్వహించి నామినేషన్ వేశారు. కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల నాయకులు జక్కంపూడి కిషోర్, వైరా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దీవెల కృష్ణయ్య, కొత్త వెంకటగిరి మాజీ సర్పంచ్ దిరిశాల సత్యనారాయణ, సామినేని రామ అప్పారావు, సమక్షంలో ఆయన నామినేషన్ దాఖలు చేశారు.

**రామచంద్రపురం సర్పంచి అభ్యర్థి తోట రామారావు నామినేషన్**
బిల్లుపాడుపంచాయతీ సర్పంచ్ తోట రామారావు గురువారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారులకు అందించారు. భాగంగా ఆయన నామినేషన్ దాఖలు చేశారు. తొలుత ఆయన రామచంద్రపురంర్యాలీ ద్వారా వెళ్లి నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమంలో రేగల రామారావు, నరసరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికల్లో బిజెపి బలపరిచిన అభ్యర్థుల విజయం తథ్యం.

## - రామలింగేశ్వరరావు.





**సత్తుపల్లి/డిసెంబర్4(జర్నలిస్టు వార్త):**
సత్తుపల్లి నియోజకవర్గం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బిజెపి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు మరియు వార్డ్ మెంబర్లు తప్పకుండా విజయం సాధిస్తారని ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు తెలిపారు ఈరోజు తల్లాడ మండలంలో తల్లాడ మల్లవరం సర్పంచ్ అభ్యర్థులుగా నామినేషన్లు వేయడం జరిగింది. అలాగే కల్లూరు మండలం లో ఐదు, సత్తుపల్లి మండలంలో ఐదు, వేంసూరు మండలంలో ఐదు సర్పంచ్ అభ్యర్థులు నామినేషన్లు వేశారని రేపు సాధ్యమైనంత ఎక్కువ పంచాయతీల్లో కూడా బిజెపి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు నామినేషన్లు వేస్తారని తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం గ్రామపంచాయతీల అభివృద్ధికి పూర్తిస్థాయిలో సహకరిస్తుందని గత ప్రభుత్వం గ్రామపంచాయతీలకు వచ్చిన నిధులను కూడా పక్కదారి పట్టించిందని తద్వారా గ్రామ పంచాయతీల అభివృద్ధి కుంటుపడిందని అందుకు తగ్గట్టుగానే ప్రజలు గత ప్రభుత్వానికి బుద్ధి చెప్పారని ఆరు గ్యారెంటీలు 420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ హామీలను ఎంతవరకు నెరవేర్చిందో ప్రజలు గమనిస్తున్నారని గ్రామ స్వరాజ్యం ఒక బిజెపి ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని తెలియజేశారూ. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సుదర్శన్ మిశ్రా,వీరంరాజు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జొన్నలగడ్డ నరేష్,సత్తుపల్లి మండలం అధ్యక్షులు శాలి శివ, సత్తుపల్లి మండలం ఎన్నికల కన్వీనర్ వసంతరావు, వేం సూర్ మండల అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి,సోషల్ మీడియా కన్వీనర్ మెరుగు శేషగిరి రావు,నాగులు, బాలకృష్ణ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

# రేజర్ల సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన నల్లగొర్ల రాధమ్మ





**తల్లాడ/డిసెంబర్ 4 (జర్నలిస్ట్ వార్త):**
తల్లాడ మండలంలోని రేజర్ల గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవికి బిఆర్ఎస్ పార్టీ తరఫున నల్లగొర్ల రాధమ్మ గురువారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆమె భర్త, మాజీ సొసైటీ డైరెక్టర్ నల్లగొర్ల కృష్ణయ్యతో పాటు కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కేతినేని చలపతి నేతృత్వంలో గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహిస్తూ నామినేషన్ కేంద్రానికి చేరుకున్నారు. రాధమ్మ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారులకు సమర్పించారు. ఈ కార్యక్రమానికి రేజర్ల గ్రామ ప్రజలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు భారీగా హాజరై సంపూర్ణ మద్దతు ప్రకటించారు.

గ్రామ అభివృద్ధిలో నల్లగొర్ల కుటుంబం చేసిన సేవలను గుర్తుచేస్తూ గ్రామస్తులు రాధమ్మ అభ్యర్థిత్వానికి విశేషంగా సమర్థన తెలిపారు. సొసైటీ మాజీ డైరెక్టర్ నల్లగొర్ల కృష్ణయ్య సతీమణి రాజమ్మ కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ వార్డుల నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థులు%-% కేతినేని చలపతి, తెల్లబోయిన మంగమ్మ, అంకోలు వెంకటేశ్వర్లు, జోగయ్య, భూక్య బాబు, గోపాలరావు, మహేశ్వరి, నాగమణి తదితరులు కూడా తమ నామినేషన్లు దాఖలు చేశారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో బిఆర్ఎస్‌తో పాటు టిఆర్ఎస్, తెలుగుదేశం పార్టీ నాయకులు కూడా పాల్గొని ఐక్యంగా రాధమ్మ అభ్యర్థిత్వానికి మద్దతు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ బిగ్ షాక్

## - బిఆర్ఎస్ లో చేరిన గట్టికల్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు.

## - గులాబి కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించిన మాజి మంత్రి దయాకర్ రావు



**రాయపర్తి/డిసెంబర్ 4(జర్నలిస్ట్ వార్త):**స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ కి బారి షాక్ తగిలింది.మండలంలోని గట్టికల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అద్యక్షుడు మెరుగు సంతోష్ కాంగ్రెస్ పార్టీనీ వీడి మాజి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు కలసి కట్టుగా పని చేసి సర్పంచ్ అభ్యర్థి చిన్నాల వనజ ను అధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు.పార్టీ లో చేరిన నాయకులకు సముచిత స్థానం కల్పిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి,మండల ఇన్చార్జి గుడిపూడి గోపాల్ రావు,మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహా నాయక్,మాజి ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజి జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ చేసిన దుండేటి శాంతకుమారి



**తల్లాడ/డిసెంబర్4(జర్నలిస్ట్ వార్త):** మండలంలోని గొల్లగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి దుండేటి శాంతి కుమారి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారులకు అందించారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాపా సుధాకర్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు వెంకటకృష్ణారెడ్డి జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు వైరా వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ దుండేటి వీరారెడ్డి సతీమణి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సర్పంచ్ గా నామినేషన్ వేసిన దుండేటి శాంత కుమారి కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపిన టీడీపీ పార్టీ, నాయకులు గొల్లగూడెం గ్రామానికి చెందిన దుండేటి శాంతకుమారి గొల్లగూడెం సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ తరుపున నామినేషన్ వేశారునామినేషన్ పత్రాలను రిటర్నింగ్ ఎన్నికల అధికారికి అందించడం జరిగింది కాంగ్రెస్ పార్టీ కి మద్దతు తెలిపిన టీడీపీ పార్టీ లు, మిత్రపక్షలతో కలిసి ర్యాలీగా నడుచుకుంటూకాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు దుండేటి వీరారెడ్డి గొల్లగూడెం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బిరెడ్డి ముత్తారెడ్డి దుండేటి వెంకట కృష్ణారెడ్డి నాయకులు మరియు యూత్ ప్రజలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నాయకులు బలపరిచిన అభ్యర్థులు ను గెలిపించాలి...




**తల్లాడ/డిసెంబర్4(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండలం నూతనకల్ గ్రామంలో సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల్ని బలపరిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు గణేశుల రవి ,అడప అనిల్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి సాధించడం కోసం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని వేడుకున్నారు గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ప్రజాసంక్షేమె ధ్యేయంగా ముందుకు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంలో ఊరి బయట ఉన్న శివాలయని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రకటించారు సర్పంచ్ అభ్యర్థి తో పాటు వార్డు నెంబర్లు కూడా నామినేషన్ వేయడం జరిగింది

# మహనీయుల జీవితం మనందరికీ ఆదర్శనీయం.

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మంబ్యూరో డిసెంబర్4(జర్నలిస్ట్ వార్త):**మహనీయుల జీవితం మనందరికీ ఆదర్శనీయమని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ లో నిర్వహించిన కొణిజేటి రోశయ్య వర్ధంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి పాల్గొన్నారు. కొణిజెటి రోశయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ కొణిజేటి రోశయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆర్థిక, రవాణ, గృహ నిర్మాణం, వాణిజ్య పన్నుల, విద్య, వైద్య శాఖ మంత్రిగా సేవలు అందించారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా కొంత కాలం సేవలు అందించారని, అలాగే తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల గవర్నర్ గా పనిచేసారని తెలిపారు. మహనీయుల జీవితం మనందరికీ ఆదర్శనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, గిరిజన సంక్షేమ శాఖ డిడి విజయలక్ష్మి, జిల్లా మత్స్య శాఖ అధికారి శివప్రసాద్, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు, తహసిల్దార్ లు, ఎఫ్ఆర్ఓలు, తదితరులు పాల్గొన్నారు.

అనుక్షణం ప్రజల పక్షం RNI NO: TELTEL/2023/87607
జర్నలిస్ట్ వార్త
తెలుగు దిన పత్రిక



## రెండు బస్సులు మధ్యలో ఇరుకుపోయిన యువకుడు

**తల్లాడ/డిసెంబర్4(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ బస్టాండ్ లో కాలేజీ విద్యార్థు తిరువూరు, బత్తులపల్లి యువకుడు, బస్సు ఢీ కొట్టింది కాలుకి విపరీతమైన గాయం తగలటంతో పోలీసు వారు అంబులెన్స్ వారి సహాయంతో కాలుకి కట్టు వేయటం జరుగుతుంది



## బయ్యారంలో దొంగలు హల్‌చల్...!


### -మూడు విద్యుత్ మోటర్లు ఎత్తుకెళ్లిన దొంగలు.

**బయ్యారం/నవంబర్4 (జర్నలిస్ట్ వార్త):** మండల కేంద్రంలోని ప్రధాన రహదారి పక్కనే ఉన్న రైతుల వ్యవసాయ విద్యుత్ మోటార్లను దొంగలు ఎత్తుకెళ్లినట్లు రైతులు తెలిపారు.మండల కేంద్రంలోని స్మశానవాటిక రోడ్డులో దూదిపాల రమాదేవి,కొత్త లక్ష్మణరావు,పరస రవి వ్యవసాయ క్షేత్రాలను దోమకొండ యాదగిరి, కుంసోత్ శ్రీను కౌలుకు తీసుకొని పంట సాగు చేస్తున్నారు.బుధవారం రాత్రి మూడు 5 హెచ్ పి విద్యుత్ మోటార్లు దొంగలు విద్యుత్ వైర్లను తొలగించి, మోటార్లతో సహా ఎత్తుకెళ్లినట్లు బాధిత రైతులు తెలిపారు.గురువారం ఉదయం వారి వ్యవసాయ క్షేత్రాల వద్ద విద్యుత్ మోటర్లు లేకపోవడంతో దొంగలు ఎత్తికెళ్లినట్లు విషయం రైతులు గమనించినట్లు తెలిపారు.దీనిపై గురువారం స్థానిక పోలీస్ స్టేషనులో కౌలు రైతులు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.




## తెలుగుదేశం,బిఆర్ యస్ పార్టీ అభ్యర్థి సర్పంచ్ గా నామినేషన్ వేసిన పెరిక. నాగేశ్వరావు(చిన్నబ్బాయి) స్వామి

**తల్లాడ/డిసెంబర్ 4(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ పట్టణానికి చెందిన పెరిక. నాగేశ్వరావు (చిన్నబ్బాయి)తల్లాడ సర్పంచ్ గా బి ఆర్ యస్ పార్టీ తరుపున గురువారం నామినేషన్ వేశారు.నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారికి అందించడం జరిగింది.బి ఆర్ యస్ పార్టీ కి మద్దతు తెలిపిన టీడీపీ, సిపిఎం పార్టీ లు, మిత్రపక్షలతో కలిసి ర్యాలీగా నడుచుకుంటూ వచ్చి నామినేషన్ వేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బి ఆర్ యస్ పార్టీ మండల అధ్యక్షులు రెడ్డం. వీరమోహన్ రెడ్డి,టీడీపీ మండల అధ్యక్షులు సరికొండ. శ్రీనివాసరాజు,సిపిఎం పార్టీ నాయకులు గుంటుపల్లి. వెంకటయ్య,మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ ధూపాటి భద్రరాజు, టీడీపీ పట్టణ అధ్యక్షులు మొక్క. క్రిష్ణర్జున్, బి ఆర్ యస్ పట్టణ అధ్యక్షులు జి. వి. ఆర్,నాయకులు దగ్గుల. శ్రీనివాస రెడ్డి, గుండ్ల. నాగయ్య,గుండ్ల.వెంకటి, దగ్గుల. రాజశేఖర్ రెడ్డి,కొమ్మినేని. సత్యనారాయణ, బొడ్డు. మల్లయ్య,అనుమోలు. క్రిష్ణ,మొక్క. సత్యనారాయణ, వేమిరెడ్డి. నాగిరెడ్డి,కర్నాటి. లక్ష్మరెడ్డి,కిషోర్ రెడ్డి, ముకర. దొనేష్, సరికొండ. కస్తూరి రాజు,సంఘసాని. శ్రీను,తదితరులు పాల్గొన్నారు.



# ఓటును డబ్బు-మద్యం కోసం అమ్మొద్దని ఓటర్లకు అభ్యర్థి మర్రిపల్లి అనిత విజ్ఞప్తి

**నిజాయితీ గెలవాలి%% చదువుకున్న నాయకత్వానికే మద్దతు ఇవ్వండి**

**ధర్మసాగర్ మేజర్ గ్రామపంచాయతీ అభ్యర్థి మర్రిపల్లి అనిత**




**ధర్మసాగర్/డిసెంబర్ 4(జర్నలిస్ట్ వార్త):** ధర్మసాగర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పదవికి స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్న మర్రిపల్లి అనిత ఓటర్లను ఉద్దేశించి హితవు పలికారు. రానున్న ఎన్నికలు గ్రామ భవిష్యత్తును నిర్ణయించే కీలక అవకాశమని, కేవలం ఒక రోజు ఇచ్చే ఓటు వచ్చే ఐదేళ్ల పాలనను ప్రభావితం చేస్తుందని ఆమె స్పష్టం చేశారు. ఇటీవలి రోజులుగా కొంత మంది డబ్బు, మద్యం పంచి ఓటర్లను ఆకర్షించే ప్రయత్నాలు చేస్తున్నట్లు గ్రామంలో వినిపిస్తున్న నేపథ్యంలో, అలాంటి ప్రలోభాలు ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీస్తాయని అనిత ఆందోళన వ్యక్తం చేశారు. తన ఓటు విలువ తెలుసుకుని, గ్రామ అభివృద్ధి కోసం పని చేసే నిజాయితీ పరులకు నిలబడాలని ఓటర్లను ఆమె కోరారు. గ్రామానికి పారదర్శక పరిపాలన, శుభ్రత, నీటి సమస్యలు, రోడ్లు, మహిళల భద్రత, యువతకు అవకాశాల కల్పన వంటి అంశాల్లో తాను పనిచేస్తానని అనిత హామీ ఇచ్చారు. చదువుకున్న నాయకత్వం ఉంటేనే గ్రామానికి మంచి జరుగుతుందని, వ్యక్తిగత ప్రయోజనాల కోసం డబ్బు పంచి గెలిచే వారు ప్రజలను పట్టించుకోరని ఆమె అన్నారు. మీ ఓటు మీ హక్కు%% మీ గ్రామ భవిష్యత్తు. దయచేసి ప్రలోభాలకు లోనవకుండా, ధర్మసాగర్ అభివృద్ధి కోసం మంచి నాయకత్వానికి మద్దతు ఇవ్వండి" అంటూ మర్రిపల్లి అనిత ఓటర్లను అభ్యర్థించారు.

## కడారి గూడెం పంచాయితీ ఎన్నికల ప్రచారం వేడెక్కింది

**వర్ధన్నపేట/డిసెంబర్4 (జర్నలిస్ట్ వార్త):** స్థానిక సంస్థల ఎన్నికల తొలి విడత నేపథ్యంలో కడారి గూడెం పంచాయితీలో ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యేలు వన్నాల శ్రీరాములు, డా. టీ. రాజేశ్వరరావు, కొండేటి శ్రీధర్ ప్రచారంలో పాల్గొని భారతీయ జనతా పార్టీ సర్పంచ్ అభ్యర్థి కుందూరు లలిత మహేందర్ రెడ్డికి మద్దతు ప్రకటించారు. నాయకులు మాట్లాడుతూ గ్రామ సర్పంచ్‌గా లలిత మహేందర్ రెడ్డి గెలిస్తే కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా మరిన్ని నిధులను గ్రామానికి తీసుకురావడం సాధ్యమవుతుందని తెలిపారు. గ్రామాభివృద్ధికి అత్యధికంగా నిధులు కేటాయిస్తున్నది కేంద్ర ప్రభుత్వం కాబట్టి, కేంద్రములో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ అభ్యర్థిని గెలిపించాలని ఓటర్లను కోరారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చలేక ప్రజలను నిరాశపర్చిందని విమర్శించిన వారు, ఈసారి ప్రజలు మార్పుబాట పట్టి బీజేపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రత్యేకించి దేవాదుల నీటి కోసం నిరంతరం పోరాడుతున్న లలిత మహేందర్ రెడ్డిని గెలిపించడం ద్వారా గ్రామ సమస్యలు త్వరితగతిన పరిష్కారం అవుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మండల ఎన్నికల ఇన్‌ఛార్జ్ జలగం రంజిత్, జిల్లా కార్యదర్శి జడ సతీష్, మాజీ మండల అధ్యక్షులు, మండల కన్వీనర్ రాయపురం కుమారస్వామి, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి పింగిలి సంపత్ రెడ్డి, వార్డు మెంబర్ అభ్యర్థులు కంజర్ల స్రవంతి, కంజర్ల లక్ష్మి, పింగిలి లావణ్యతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎంఎల్‌ఏ కడియం సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన బిజేపి,బీఆర్ఎస్ నాయకులు



**స్టేషన్ ఘన్ పూర్/డిసెంబర్ 4 (జర్నలిస్ట్ వార్త) :** మండలంలోని నమిలిగొండ గ్రామం నుండి ,బీఆర్ఎస్ పార్టీకి చెందిన గ్రామ శాఖ అధ్యక్షుడు కోల హరికృష్ణ, లద్దునూరి రాజు, గాదె ప్రభాకర్, గాదె అఖిల్, లద్దనూ రి సునీలు, జినుక ప్రదీప్, లదునూరు శివ, బిజేపి పార్టీకిచెందిన అరిశల తిరుపతి,పులి భాస్కర్, బిఎస్పీ పార్టీకి చెందిన గాదె ప్రేమకుమార్, కోటే రమేష్, రుద్ర య్య గురువారం మాజీ ఉపముఖ్యమంత్రి, స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆధ్వర్యంలో వివిధపార్టీలకు చెందిన 25 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ లో చేరా రు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ వారికి కాంగ్రెస్ కండువా లు కప్పి పార్టీలోకిఆహ్వానించడం జరిగింది.వీరందరూ కాంగ్రెస్ పార్టీ బలపర్చిన పురుమాని కొమల - ఐలోని ని అధిక మెజార్టీతో గెలిపించుకుంటామని హామీ ఇవ్వ టం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశా ఖ అధ్యక్షుడు అశోక్ రెడ్డి , మాజీ ఎంపీటీసీ రజాక్ యాదవ్, ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## ఐలవోలు కాంగ్రెస్ పార్టీకే భారీ ఎదురుదెబ్బ



**ఐనవోలు/డిసెంబర్4 (జర్నలిస్ట్ వార్త):**వర్ధన్నపేట నియోజకవర్గంలోని ఐనవోలు మండలంలో కాంగ్రెస్ పార్టీకి గట్టి దెబ్బ తగిలింది. మండలంలో పార్టీకి బలం అందించిన పలువురు సీనియర్ నాయకులు ఈరోజు గులాబీ జెండా కిందకి చేరారు. ఈ సందర్భంగా మాజీ వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు తండా వెంకన్న, మాజీ వ్యవసాయ సహకార సంఘం నిర్వాహకులు పుల్యాల రాజిరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ నడ్డగుడి సతీష్, మాజీ వార్డ్ సభ్యుడు కొత్తూరి రాజు, బొల్లపెల్లి రాజేష్ గౌడ్, బొల్లపెల్లి మల్లేష్ గౌడ్, చాగంటి యాదగిరి, తాళ్లపెల్లి రాజు, అలుగునూరి రవి, అలుగునూరి శివప్రసాద్, మెరుగు రవీందర్ తదితరులు కాంగ్రెస్ కు రాజీనామా చేసి నేడు బీఆర్ఎస్ పతాకం అందుకున్నారు. చేరిక కార్యక్రమం బీఆర్ఎస్ కార్యాలయంలో గౌరవ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో జరిగింది. పార్టీ ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, గ్రామాభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడం తమను ఆకర్షించిందని కొత్తగా చేరిన నాయకులు అన్నారు.ఈకార్యక్రమంలో ఐలవోలు మండల అధ్యక్షుడు తంపుల మోహన్, మండల కార్యకలాపాల అధ్యక్షుడు చందర్‌రావు, మండల స్థానిక ఎన్నికల బాధ్యులు రాంమూర్తి పోలపల్లి, బాధ్యులు గోపాల్‌రావు, మాజీ సర్పంచ్ సురేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు కుమార్, పార్టీ బలపరిచిన అభ్యర్థి రఘువంశీతో పాటు సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యువ నాయకులు పాల్గొన్నారు.

## బిషప్‌గా పాప బత్తిన ప్రభుదాస్ శారమ్మ అభిషేకం



**వర్ధన్నపేట/డిసెంబర్ 4 (జర్నలిస్ట్ వార్త):** వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలోని చాల్సిడోనీ ప్రార్థనా మందిరంలో ఈరోజు ఘనంగా బిషప్ అభిషేక కార్యక్రమం జరిగింది. హైదరాబాద్ కేంద్రంలోని తెలుగు బిషప్ కౌన్సిల్ ఆధ్వర్యంలో పాప బత్తిన ప్రభుదాస్ శారమ్మను బిషప్‌గా అభిషేకించారు. కార్యక్రమానికి బిషప్ కౌన్సిల్ అధ్యక్షులు, కార్యదర్శులు, వారి బృంద సభ్యులు, స్థానిక సంఘ పెద్దలు మరియు భక్తులు భారీగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మినీ క్రిస్మస్ వేడుకలను కూడా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు తుమ్మల శోభన్ బాబు, డాక్టర్ కొండేటి శ్రీనివాస్, బందెల మల్లేశం, పోచంపల్లి కుమారస్వామి, దొంతమలధర్గో స్వామి, బాల్య రమేష్, తుమ్మల కిషన్, మేడ సుదర్శన్, రాజు, కొండేటి భాస్కర్, జలగం శోభన్ బాబు, బర్తపురం యాకోబ్, కొండేటి రాజు, తుమ్మల సాగర్ తదితరులు పాల్గొన్నారు.ముఖ్య అతిథులుగా పాప బత్తిన తిమోతి, కళ్ళు తోట వినోద్ కుమార్ పాల్గొన్నారు. స్థానిక సంఘ సభ్యులు పోచంపల్లి లక్ష్మీనారాయణ, తుమ్మల రవి రాజా, తుమ్మల ఉదయ్, జలగం నివేదన్, అట్లూరి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# చిరకాల స్వప్నం నిజం దిశగా

## వర్ధన్నపేట 100 పడకల ఆసుపత్రిపై ఎమ్మెల్యే సానుకూల స్పందన





**వర్ధన్నపేట/డిసెంబర్4 (జర్నలిస్ట్ వార్త):** వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజల ఎన్నాళ్లనో ఎదురుచూస్తున్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి కొత్త ఊపు వచ్చింది. పట్టణ కేంద్రంలోనే ఆసుపత్రి నిర్మించాలని ప్రజల దీర్ఘకాల డిమాండుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటామని స్థానిక ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సానుకూలంగా స్పందించడంతో ప్రజల్లో హర్షం వ్యక్తమైంది. పట్టణ కేంద్రంలోనే నిర్మాణానికి ఆశలు మరింత బలపడగా

%గత నెలలుగా ఆసుపత్రి స్థలంపై అనేక ఊహాగానాలు చెలరేగాయి. పట్టణానికి దూరంగా నిర్మించే అవకాశం ఉందన్న వార్తలతో ప్రజలు, గ్రామీణ ప్రాంతాల నాయకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై 'వర్ధన్నపేట 100 పడకల ఆసుపత్రి సాధన సమితి' అనేకసార్లు అధికారులను, ప్రజాప్రతినిధులను వినతులు అందజేసింది. ఈ పరిణామాల నేపథ్యంలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రజల ఆకాంక్షలను గుర్తించి, ఆసుపత్రిని పట్టణ నడిబొడ్డునే నిర్మించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే ఇచ్చిన ఈ స్పష్టమైన హామీతో సాధన సమితి సభ్యులు గురువారం ఆయనను కలసి కృతజ్ఞతలు తెలిపారు.

**ఎమ్మెల్యేకు సాధన సమితి కృతజ్ఞతలు**

సానుకూల స్పందనతో ఉత్సాహానికి లోనైన సాధన సమితి సభ్యులు, ప్రజల తరపున ఎమ్మెల్యేకు అభినందనలు తెలిపారు. ప్రజల ఆరోగ్య భద్రత కోసం ఈ నిర్ణయం ఎంతో కీలకమని వారు పేర్కొన్నారు.సమితి సభ్యులు మాట్లాడుతూ ꠰

"100 పడకల ఆసుపత్రి కేవలం భవనం కాదు%%% వేలాది కుటుంబాలకు వైద్య భరోసా. అత్యవసర సేవల కోసం ఇప్పటి వరకు వరంగల్ వంటి దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చిన ఇబ్బందులు ఇక తొలగనున్నాయి. ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకుని వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కి ధన్యవాదాలు" అని తెలిపారు. వైద్య సేవలకు కొత్త దారులుపట్టణ కేంద్రంలో ఆసుపత్రి నిర్మాణానికి మార్గం సుగమం కావడంతో వర్ధన్నపేట, రాయపర్తి, నరిగుండ్ల, ధర్మసాగర్, చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు మెరుగైన వైద్యం అందుబాటులోకి రానుంది. అత్యవసర చికిత్సలు, మాతా-శిశు ఆరోగ్య సేవలు, సాధారణ వైద్య విభాగాలు స్థానికంగానే లభిస్తాయని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

త్వరలో నిర్మాణ ప్రక్రియ వేగవంతం కానుందనే నమ్మకంఎమ్మెల్యే ఇచ్చిన హామీతో ఆసుపత్రి నిర్మాణం ఇప్పుడు వాస్తవ రూపం దాల్చే దిశగా అడుగులు వేస్తుందని సాధన సమితి విశ్వాసం వ్యక్తం చేసింది. ప్రజల చిరకాల స్వప్నం త్వరలోనే నిజమవుతుందన్న ఆశావహ వాతావరణం వర్ధన్నపేటలో నెలకొంది.

